

చండీ హోమం

కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని చండీ హోమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కుమారస్వామి, భక్తులు పాల్గొన్నారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి)

రేపు రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘానికి ఎన్నికలు

అల్లాపూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘానికి ఫిబ్రవరి 2 ఆదివారం ఎన్నికలు జరగనున్నాయని మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్ తెలిపారు. ఇప్పటికే నామినేషన్ ప్రక్రియ, ఉపసంహరణ గడువు ముగిసాయి. ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారని, కాలనీ సంక్షేమ సంఘంలో 215 మంది సభ్యులున్నారని తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 3 వరకు పోలింగ్, సాయంత్రం 4 గంటలకు ఫలితాలు వెలువడుతాయి. ఇద్దరు అభ్యర్థులు తమతమ హయాంలో కాలనీ సంక్షేమానికి, అభివృద్ధికి చేసిన కృషిని సభ్యులలో ప్రచారం జరుపుకుంటున్నారు.

నేడు అల్లాపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

అల్లాపూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌కు సంబంధించిన పలువురు ముస్లిం నేతలు, మజీద్ ప్రతినిధులు డివిజన్‌లోని ఖబ్రస్తాన్‌లలో నెలకొన్న సమస్యలపై గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో భేటీ అయిన విషయం విదితమే. ఈ విషయమై అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే కృష్ణారావు స్వయంగా తానే ఖబ్రస్తాన్‌లు, హిందూ శ్మశాన వాటికలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించేందుకు నేడు అల్లాపూర్ రానున్నారు. పర్యటనలో భాగంగా ఆయన మొదటగా పర్వత్‌నగర్ హిందూ శ్మశాన వాటిక, ముస్లిం ఖబ్రస్థాన్, రామారావు నగర్‌లోని హిందూ శ్మశాన వాటిక, పండిత నెహ్రూనగర్‌లోని హిందూ, ముస్లిం శ్మశానవాటికలను, రాజీవ్ గాంధీ నగర్‌లోని క్రిస్టియన్ గ్రేవ్ యార్డును పరిశీలించనున్నారని ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది తెలిపారు.

కమలా నెహ్రూ హాస్టల్‌లో 'క్లీన్ క్యాంపస్ డ్రైవ్'

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ ఇన్‌చార్జ్ వీసీ బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో మూడోవిడత క్లీన్ క్యాంపస్ డ్రైవ్‌ను చేపట్టారు. కళాశాల విద్యార్థినుల వినతిమేరకు క్యాంపస్‌లోని కమలా నెహ్రూ బాలికల వసతిగృహంలో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే, క్రమశిక్షణతో జీవించడం కూడా ఎంతో అవసరమని సూచించారు. పలువురు విద్యార్థినులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా వీసీ సానుకూలంగా స్పందిస్తూ క్యాంపస్‌లోని ఆస్పత్రిలో సదుపాయాలు మెరుగు పరుస్తామన్నారు. మహిళా డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, త్వరలో నర్సులను కూడా నియమిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ క్యాంపస్ డ్రైవ్‌ను తమ వసతి గృహంలో చేపట్టినందుకు ఇన్‌చార్జి వీసీకి, ఉన్నతాధికారులకు, హౌస్ కీపింగ్ సిబ్బందికి పలువురు విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.



హస్మత్‌పేట అంబేద్కర్ చౌరస్తా వద్ద డప్పు చాటింపు వేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

'లక్ష డప్పులు-వేల గొంతులు'ను విజయవంతం చేయండి

ఓల్డుబోయినపల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అధ్యక్షతన ఫిబ్రవరి 7న నిర్వహిస్తున్న లక్ష డప్పులు, వేల గొంతుల లాంగ్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఓల్డుబోయినపల్లి డివిజన్ ఎంఆర్‌పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎంఆర్‌పీఎస్ డివిజన్ ఇన్‌చార్జి మంద మధుకర్ మాదిగ, బ్యాగరి నర్సింహ ఆధ్వర్యంలో హస్మత్‌పేట అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద డప్పు చాటింపు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ముఖ్యపాక శ్రీనివాస్ మాదిగ, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్ర నర్సింహ మాదిగ, గడ్డం నర్సింహ, బీజేపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జగదీష్ మాదిగ, రాజు మాదిగ, నరసింహ, సాయి, నవీన్‌కుమార్, పవన్, జీవన్, శ్రీను, గిరి పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడుతున్న కరుణాకర్

తెలుగులో పీజీ చేస్తే ఉజ్వల భవిష్యత్తు

- **ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్**

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): తెలుగులో పీజీ చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.డి.కరుణాకర్ అన్నారు. ఈ మేరకు తెలుగు ప్రవేశ పరీక్ష రాయాలనుకునే వారి కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పీజీ చేస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయనే దానిపై వివరించారు. తెలుగు అధ్యాపకులు డా.లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఎంఏ తెలుగు పూర్తిచేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై జాతీయ స్థాయిలో ఉన్న అవకాశాల గురించి వివరించారు. 33 మంది విద్యార్థులకు గాను 15 మంది శిక్షణకు పేర్లు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉచిత మెటీరియల్‌తో పాటు వారానికి ఒక క్లాస్ తీసుకుంటామని తెలిపారు.

సైబర్ బాధితులకు ఊరట

- **రూ.1.37 కోట్లు బాధితుల ఖాతాల్లోకి**
- **జనవరిలో నమోదైన కేసుల్లో రికవరీ**

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు నగర సైబర్ క్రైం పోలీసులు కొంతమేర ఊరట కలిగించారు. పలు కేసుల దర్యాప్తులో సైబర్ నేరగాళ్లకు చెందిన ఖాతాలను ఫ్రీజ్ చేసిన అధికారులు ఈ డబ్బును కోర్టు ఆదేశాల మేరకు బాధితుల ఖాతాల్లో జమ చేయించారు. జనవరి నెలలో నమోదైన 20 కేసులకు సంబంధించి రూ.1,37,61,261 నగదును బాధితులకు అందజేశారు. స్టాక్ ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు కోల్పోయిన 11 మంది బాధితులకు రూ.54,91550, డిజిటల్ అరెస్ట్ మోసంలో డబ్బులు కోల్పోయిన ఐదుగురి ఖాతాల్లో రూ26,82,741, విదేశాల్లో ఉద్యోగం పేరుతో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వ్యక్తికి రూ1,51,300, ప్రముఖ కంపెనీల పేరు చూసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వ్యక్తికి రూ.48,19,670, కస్టమర్ కేర్ మోసాల బారినపడ్డ ఇద్దరికి రూ.6,16,000 నగదు వారి ఖాతాల్లో జమ చేయించారు.

జేఎన్టీయూ వీసీ నియామకం మరింత ఆలస్యం

- **ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో నిలిచిన ఉత్తర్వులు**
- **మరో నెలరోజుల పాటు కొనసాగనున్న ఇన్‌చార్జ్ వీసీ బాలకిష్టారెడ్డి**



జేఎన్టీయూ పరిపాలనా విభాగం

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకు కొత్త వైస్‌చాన్స్‌లర్ నియామకం మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. గతేడాది మే 21న ఖాళీ అయిన వర్సిటీ వీసీ పోస్టును భర్తీ చేసేందుకు ప్రభుత్వం పలుమార్లు ప్రయత్నించినా సాంకేతిక కారణాల రీత్యా నియామక ప్రక్రియ రెండు సార్లు వాయిదా పడింది. జనవరి 27న సెర్చ్ కమిటీ సమావేశం జరిగినప్పటికీ, తాజాగా శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మూడోసారి నియామక ప్రక్రియ నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో రెండు నెలలుగా జేఎన్‌టీయూకు ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్‌గా వ్యవహరిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి మరో నెల రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. స్వల్పకాలానికి ఇన్‌చార్జ్ వీసీగా వచ్చిన డాక్టర్ బాలకిష్టారెడ్డికి జేఎన్‌టీయూ వీసీగా మరో నెలపాటు గడువు లభించడంతో యూనివర్సిటీ పాలనపై పట్టు బిగించారు. తాజాగా వివిధ విభాగాలు, హోదాల్లో పనిచేస్తున్న పలువురు బోధన, బోధనేతర సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

బిక్స్ కొత్త డైరెక్టర్‌గా శ్రీనివాసులు

యూనివర్సిటీలో కీలకమైన బ్యూరో ఆఫ్ ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్(బిక్స్) విభాగానికి నూతన డైరెక్టర్‌గా సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసులును వీసీ ఆదేశాల మేరకు నియమిస్తూ రిజిస్ట్రార్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్ వెంకటేశ్వరరెడ్డిని సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. అలాగే, గతేడాది మంథని కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ డిప్యుటేషన్‌పై హైదరాబాద్ క్యాంపస్ కళాశాలకు వచ్చిన ప్రొఫెసర్ విష్ణువర్ధన్ డిప్యుటేషన్‌ను రద్దు చేయడంతో ఆయన తిరిగి మంథని కళాశాల ప్రిన్సిపాల్ పోస్టుకు వెళ్లిపోయారు. అలాగే, పరీక్షల విభాగం కంట్రోలర్‌ను కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేయగా, ఇదే విభాగం నుంచి మరో ముగ్గురు అధికారులను సొంత విభాగాలకు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

డిప్యూటేషన్లను రద్దు చేసే అవకాశం

మరోవైపు గత వీసీ హయాంలో జగిత్యాల జేఎన్‌టీయూ కాలేజీ నుంచి డిప్యూటేషన్‌పై భారీ సంఖ్యలో హైదరాబాద్ క్యాంపస్‌కు వచ్చిన ప్రొఫెసర్ల డిప్యూటేషన్లను సైతం రద్దు చేసే అవకాశం కనిపిస్తోంది. డిప్యూటేషన్‌పై హైదరాబాద్‌కు వచ్చిన ప్రొఫెసర్లు టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణతో పాటు పలు బోధనేతర కార్యక్రమాలకే పరిమితం కావడంపై విద్యార్థుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు జగిత్యాల విద్యార్థులకు ఫ్యాకల్టీ కొరత ఏర్పడడంతో కొందరు ప్రొఫెసర్ల డిప్యూటేషన్లను రద్దు చేసి వెనక్కి పంపాలని వర్సిటీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

బోధనేతర ఉద్యోగులకు స్థానచలనం

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీశ్‌ను మంథని నుంచి హైదరాబాద్‌కు, ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ రిజిస్ట్రార్ సుధను అకడమిక్ ఆడిట్ సెల్‌కు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌ను సుల్తాన్‌పూర్ నుంచి ఇంజనీరింగ్ విభాగానికి, సూపరింటెండెంట్ ప్రసన్నను సిరిసిల్ల నుంచి ఇంజనీరింగ్ విభాగానికి, సూపరింటెండెంట్ బాలరాజును జగిత్యాల నుంచి క్యాంపస్ కాలేజీకి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వీరవేణిని వనపర్తి నుంచి మేనేజ్‌మెంట్ కాలేజీకి బదిలీ చేశారు. త్వరలోనే మరికొందరు నాన్‌టీచింగ్ రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్థానచలనం ఉండనుందని సమాచారం.



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.28, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.22, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.20, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.25, కీర రూ.23, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లి పొరక రూ.28, ఉల్లిగడ్డ రూ.35, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామ గడ్డ రూ.45, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30- 40, మునగ కాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.45, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.50, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సందడిగా బచ్‌పన్ పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు

అమీర్‌పేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవాన్ని శిల్పకళావేదిక ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆలూరి లక్ష్మి స్వాగత ఉపన్యాసం, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఏపీ బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు చదువుతో పాటు ఆట, పాటల్లో నిష్ణాతులుగా తీర్చి దిద్దేందుకు ప్రతి సంవత్సరం భారీ ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సృజనాత్మకత, ఆవిష్కరణలు, శ్రేష్టతను పెంపొందించే సంపూర్ణ విద్యను అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మురళీధర్‌రెడ్డి, ఇందులత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేషారెడ్డితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ వయస్సు పెంపుపై ఆచార్యుల హర్షం

- **జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీకి సత్కారం**



ఇన్‌చార్జి వీసీని సత్కరిస్తున్న జేఎన్‌టీయూ అధికారులు, ఆచార్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 65కు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై జేఎన్‌టీయూ ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి. జేఎన్‌టీయూ టీచర్స్ అసోసియేషన్, నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పలువురు ఆచార్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రిటైర్‌మెంట్ వయస్సు పెంపు ప్రతిపాదనలను సిద్ధం చేసి, వాటిని ఉన్నత విద్యామండలి చైర్మన్ హోదాలో ముఖ్యమంత్రికి పంపడంలో కీలక భూమిక వహించిన డాక్టర్ బాలకిష్టారెడ్డిని ఆయా సంఘాల ప్రతినిధులు శుక్రవారం జేఎన్‌టీయూలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు ఇది కీలకమైన నిర్ణయమన్నారు. ముఖ్యంగా పరిశోధన, బోధన నాణ్యత పెరుగుదలకు, విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు మార్గదర్శకత్వం వహించేందుకు తాజా నిర్ణయం దోహదపడుతుందన్నారు. 15 ఏళ్లుగా కొత్త అధ్యాపకుల నియామకాలు లేక పోవడం, అనుభవజ్ఞులైన ఆచార్యులు పదవీ విరమణ చేయడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని, ఆచార్యుల సేవలను మరో ఐదేళ్ల పాటు కొనసాగించడం విద్యలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపకరిస్తుందన్నారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాల్స్ నరసింహారెడ్డి, డాక్టర్ సింధు, టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎల్. సైదానాయక్, రఘురామ్, వసుమతి, మాధవీకుమారి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వర్సిటీ బోధన సంఘం సైతం

యూజీసీ వేతనాలు పొందుతున్న యూనివర్సిటీ అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న కీలక నిర్ణయానికి తెలుగు విశ్వవిద్యాలయం బోధన సంఘం హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం తెలుగు వర్సిటీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత సభలో వీసీ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు మాట్లాడారు. బోధన సిబ్బంది వయస్సు పెంపు నిర్ణయం చరిత్రాత్మకమైనదని, ఇది ఉన్నత విద్యా భివృద్ధి దోహదపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ.. ఈ నిర్ణయం ఉపాధ్యాయుల అనుభవం విద్యా వ్యవస్థకు అమూల్యమైనదని, సుదీర్ఘకాలంగా విద్యార్థులకు తమ జ్ఞానాన్ని పంచుతున్న ఉపాధ్యాయులకు మరికొన్ని సంవత్సరాలు సేవలందించే అవకాశం కల్పించడం విద్యా రంగం అభివృద్ధికి తీసుకున్న గొప్ప నిర్ణయంగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ బోధనా సంఘం అధ్యక్షురాలు డా.వనజ ఉదయ్, సంగీత శాఖాధిపతి డా.రాధ సారంగపాణి, డా.పద్మప్రియ, డా.రత్నశ్రీ, డా.గడ్డం వెంకన్న, డా.మరపు వెంకటేశం, డా.ఓని విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ నిత్యానందరావు

శ్మశానవాటికలో సదుపాయాలు కల్పిస్తాం

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు**



మూసాపేట పాండురంగనగర్ శ్మశానవాటిక వసతులపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు

కూకట్‌పల్లి/మూసాపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్ పరిధిలోని బీఎస్పీ కాలనీలో నీటి ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జలమండలి అధికారుతో మాట్లాడారు. శుక్రవారం మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌తో కలిసి 117 డివిజన్‌లో పర్యటించారు. మూసాపేట పాండురంగనగర్ శ్మశానవాటిను పరిశీలించారు. అక్కడ అవసరమైన సదుపాయాలపై ఆరా తీశారు. అక్కడ అవసరమైన గద్దెలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. శ్మశానవాటికలో వాచ్‌మన్ గదికి రేకులు ఏర్పాటుచేయాలని, అవసరమైన బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. మోతీనగర్ బీఎస్పీనగర్‌లో నల్లానీరు లో ప్రెషర్ సమస్య ఉందని కాలనీవాసులు తెలపడంతో వెంటనే అధికారులతో మాట్లాడారు. వెంటనే సమస్య పరిష్కరించాలన్నారు. వచ్చే వేసవిలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో 117 డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, చక్రపాణి, ఉదయ్, జలమండలి అధికారులు ప్రకాశ్, డీఈ స్రవంతి, ఏఈ వైశాలి తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభం

కూకట్‌పల్లి/మూసాపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయమం తప్పనిసరి అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు అన్నారు. మూసాపేట డివిజన్, మోతీనగర్‌లో ఫిట్నెస్ సెంటర్‌ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, తిరుపతి పాల్గొన్నారు.



ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభోత్సవంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్

వ్యాయామం చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం..

- **టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్**

కూకట్‌పల్లి/మూసాపేట: జనవరి 31(ఆంధ్రజ్యోతి): ఆడ మగ అన్న తేడాలేకుండా ప్రతి ఒక్కరు ఉదయం సాయత్రం ఆరోగ్యం కోసం కేటాయించాలనీ వ్యాయామం తప్పక చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. మోతీనగర్‌లో ఫిట్నెస్ సెంటర్ వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నవీన్‌కుమార్, రఘు పాల్గొన్నారు.

బోర్డులో పేర్లు మార్చారు..!



మార్చిన బోర్డు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కుచట్టంపై నిర్లక్ష్యమేల? అనే శీర్షికతో శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. మూసాపేట్ సర్కిల్ సమాచార హక్కుచట్టం బోర్డులో పేర్లు మార్చారు. 2005 సమాచార హక్కు చట్టం ద్వారా ఎవరైనా సమాచారం కోరితే ఇచ్చేందుకు రెడీగా ఉన్నామని అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కైత్లాపూర్, మహేంద్రా అపార్ట్‌మెంట్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.



అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

ప్రజల పక్షాన మాట్లాడితే అరెస్ట్ చేస్తారా?

- **బీఆర్ఎస్ కార్పొరేటర్లు**

కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రజల పక్షాన మాట్లాడకూడదా అంటూ కార్పొరేటర్లు మండడి శ్రీనివాసరావు, రోజాదేవి ప్రశ్నించారు. ఎటువంటి చర్చ లేకుండా బడ్జెట్ ఆమోదిస్తారా అని మండిపడ్డారు. బీఆర్ఎస్ తరపున తమను మాట్లాడకుండా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టారన్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ల ప్రవర్తనపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై మరోసారి చర్చ నిర్వహించి ఆమోదించాలని అడిషనల్ కమిషనర్ శివకుమార్‌కు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ ఫౌండర్, చైర్మన్ రమణమూర్తి తదితరులు

సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

చందానగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయి బాబా ఆలయ వార్షికోత్సవ బ్రోచర్‌ను ఆలయ ఫౌండర్, చైర్మన్ యూవీ రమణ మూర్తి శుక్రవారం భక్తులు, ఆలయ కమిటీ సభ్యులతో ఆవిష్కరించారు. ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. లోకకల్యాణార్థం చండీహోమం, లక్ష పుష్పాలంకరణ తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తదితరులు

థీమ్ పార్కుగా తీర్చిదిద్దుతాం

● ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

చందానగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను సుందరీకరించే దిశగా చర్యలు చేపట్టుతామని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. అపర్ణ కమ్యూనిటీ ఫెడరేషన్ సభ్యులు పలుమార్లు ఉపకమిషనర్‌కు పార్కులను అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనిని పురష్కరించుకొని శుక్రవారం వివిధ విభాగాల అధికారులతో కలిసి పార్కు స్థలాన్ని సందర్శించారు. కెఎస్ ఎన్‌క్లేవ్ అపర్ణల మధ్య సుమారుగా 2 ఎకరాల జీహెచ్ఎంసీ పార్కు స్థలం ఉంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానికంగా ఉండే పార్కును థీమ్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. అందుకుగాను తగు ప్రణాళికలను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. కార్యక్రమంలో ఈఈ కేవీఎస్ఎస్ రాజు, డీఈ దుర్గాప్రసాద్, ఏఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్, టీపీఎస్ కార్తీక్, యూబీడీ అధికారి సమీర, ఫెడరేషన్ అధ్యక్షురాలు రాణిరెడ్డి, సభ్యులు విక్రమ్, నారాయణరెడ్డి, పద్మరాగిని తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ గాంగాధర్‌రెడ్డి

చిరు వ్యాపారులకు అండగా నిలుస్తాం

రాయదుర్గం, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నానక్‌రామ్‌గూడ గ్రామంలో రోడ్డు పక్కన వ్యాపారాలు నిర్వహించుకునే చిరువ్యాపారులు తమ జీవనభృతి కోల్పోకుండా అండగా నిలుస్తానని గచ్చిబౌలి కార్పొరేటర్ గాంగాధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన చిరు వ్యాపారులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి పైన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండటంతో రోడ్డు పక్కన కొన్ని సంవత్సరాలుగా వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరువ్యాపారులను అక్కడి నుంచి తరలించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో తమ ఉపాది పోతుందని చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్న సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డిలు వారి ఉపాదికి ఎలాంటి డోకా ఉండబోదని ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చిరువ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి



శేరిలింగంపల్లి డీసీ ముకుందరెడ్డితో సమావేశమైన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి: జనవరి 31 (ఆంధ్రజ్యోతి): చిరువ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డిని కోరారు. జోనల్ కార్యాలయంలో డీసీని కలిసి పలు సమస్యలపై చర్చించారు. నానాక్‌రాంగూడాలో రోడ్డుపక్కన వ్యాపారం చేసుకుంటున్న చిరువ్యాపారస్తుల దుకాణాలను తొలగించడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే వీధివ్యాపారాలపై చర్యలు తీసుకోవడం బాధాకరమని, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. సమావేశంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్,జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మదీనాగూడా సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం సబ్‌స్టేషన్ పరిధిలో గల పలుప్రాంతాలకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్న 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో గల మదీనగూడ, కృషినగర్, ఎంఎ నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్‌నగర్, వీడియా నగర్, మియాపూర్ ప్రధాన రహదారి, ఎఫ్‌సీఐ కాలనీ, లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్, సత్యకల్యాణ్ అపార్ట్‌మెంట్స్, ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, వడ్డెర బస్తీ, విజేతా సూపర్ మార్కెట్ లైన్, టాకీటౌన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.



నాలా పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, గాంధీ, కార్పొరేటర్లు

నాలా పనులకు శంకుస్థాపన

రాయదుర్గం, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నాలాలా విస్తరణ పనులు చేపట్టడం వలన అనేక సంవత్సరాలుగా వరదలతో బాధపడుతున్న ముంపు ప్రాంతపు ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల పెద్దచెరువు నుంచి బీహెచ్ఈఎల్ సర్కిల్‌లోని గ్యాస్ గోదాం వరకు నాలా విస్తరణ, ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ పనులు రూ.28.45 కోట్ల పనులకు ఆయన కార్పొరేటర్‌లు గంగాధర్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, శ్రీకాంత్‌లతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

● పనిచేయని ఎస్కలేటర్స్
● రోడ్డుదాటాలంటే నరకమే
● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నిత్యం ఇదే తంతు



నిలిచిపోయిన ఎస్కలేటర్స్



గంగారం చౌరస్తాలో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్

చందానగర్, జనవరి31(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా మెరుగైన సౌకర్యాలతో రాకపోకలు సాగించేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నా.. అధికారుల పర్యవేక్షణ, నిర్వహణ లోపంతో ఇంకా సమస్యలు అలాగే ఉన్నాయి. అండర్‌పాస్‌లు, బ్రిడ్జ్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టారు. హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో, సర్కిల్ కార్యాలయానికి అతిసమీపంలో, అది కూడా జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ఎస్కలేటర్స్ గత మూడు నెలల నుంచి పనిచేయడంలేదు. చందానగర్ సర్కిల్ పరిధి జాతీయ రహదారి గంగారం చౌరస్తా, మైహోం మధ్యలో రోడ్డు దాటే సమయంలో పడే ఇబ్బందుల నివారణ కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ని గతంలో నిర్మించారు. వృద్ధులు, మహిళలు, గర్భిణులు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మెట్లు ఎక్కలేని పరిస్థితి. అందుకోసం రెండు వైపులా ఎస్కలేటర్లను ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు బాగా నడిచి మూడు నెలల క్రితం అవి నిలిచిపోయాయి. దీంతో మెట్లు ఎక్కి ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌పైకి వెళ్లలేక వారు ప్రాణాలను అరచేతిలో పెటుకొని జాతీయ రహదారి దాటుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై వేల సంఖ్యలో వాహనాలు అతివేగంతో రాకపోకలు సాగుతుంటాయి. ఇప్పటికైనా స్పందించి నిలిచిపోయిన ఎస్కలేటర్స్ పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిత్యం ఇబ్బందులే



రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు పడుతున్నా. సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నా. అమీన్‌పూర్ నుంచి వచ్చి ఇక్కడ డ్యూటీ చేస్తున్నా. గత మూడు నెలల నుంచి ఎస్కలేటర్స్ పనిచేయకపోవడంతో రోడ్డుదాటలేకపోతున్నా.

\- రాజు, అమీన్‌పూర్‌వాసి

త్వరగా మరమ్మతులు చేయాలి



గత మూడు నెలల నుంచి ఎస్కలేటర్స్ పనిచేయడంలేదు. దీంతో రోడ్డుదాటే సమయంలో భయం వేస్తోంది. వృద్ధులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల విద్యార్థులు గుంపులుగా కలిసి రోడ్డు క్రాస్ చేయాల్సివస్తుంది. వేగంగా వచ్చే వాహనాలతో ఏమి జరుగుతుందోనని ఆందోళన.

\- జోయరాం, స్థానికుడు

ఇబ్బందులు తొలగిస్తాం

ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించేందుకు ప్రయత్నిస్తా. ఎస్కలేటర్స్ పనిచేయడంలేదనే విషయం నా దృష్టికి రాలేదు. అయినా పరిశీలించి మరమ్మతులు చేసి ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తా.

\- మోహన్‌రెడ్డి, ఉపకమిషనర్

సివిల్ సర్వెంట్ల తుది గమ్యం ప్రజా సేవ

రిటైర్డ్ డీజీపీ పూర్ణచంద్రరావు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్రరావు, పాల్గొన్న సివిల్స్ సిర్వీస్ అభ్యర్థులు

రాయదుర్గం, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): దేశ అభ్యున్నతి, ప్రజా సేవయే తుది గమ్యాలుగా చేసుకొని సివిల్ సర్వీస్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధం కావాలని రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జుజ్జవరపు పూర్ణచంద్రరావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆడిటోరియంలో సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల కోసం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్, యూత్ ఫర్ ఇన్‌క్లూజివ్, అండ్ సస్టేయినబుల్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన వ్యక్తిగత సమస్యలు మనల్ని ఎలా బాధిస్తాయి, రోజువారీగా గ్రామాల్లో ఉన్న సమస్యలను సవాళ్లు దేశం మొత్తాన్ని బాధిస్తున్నాయన్నారు. అందుకే సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు కేవలం సివిల్స్‌కు సిద్ధం అవుతున్నామని అనుకునే కన్నా దేశం, సమాజం బాగు కోసం పని చేయడానికి సివిల్ సర్వీస్‌లోకి రావాలన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో చిన్న చిన్న విషయాల కోసం కాకుండా లోకరీతిని, దేశగతిని మార్చే విధంగా మీ ఉద్దేశాలు, ప్రణాళికలు ఉండాలన్నారు. జయాపజయాల గురించి ఆలోచించకుండా సివిల్స్‌కు ఒక యజ్ఞంలాగా ప్రిపేర్ అవ్వాలన్నారు. ఈ రోజు సమాజంలో మన దృష్టిని మళ్లించే ఎన్నో అనవసర విషయాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజాన్ని సరైన దిశగా నడపగలిగే సత్తా సివిల్ సర్వెంట్స్‌కు ఉంటుందన్నారు.

భద్రతపై అందరూ అవగాహన కలిగి ఉండాలి



జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

గచ్చిబౌలి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు పాటిస్తూ ప్రయాణాన్ని సురక్షితంగా పూర్తి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సూచించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ ఆర్‌టీఏ కార్యాలయంలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవం 2025 ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ఆర్‌టీఏ డిప్యూటీ కమిషనర్ సదానందం, కొండాపూర్ ఆర్టీఏ ఇనెస్పెక్టర్ కిరణ్‌కుమార్, నవీన్, కృష్ణవేణి, పలువురు ఉన్నతాధికారులతో కలిసి జెండా ఊపి రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నిర్వహించిన ఈ ర్యాలీ సత్ఫలితాలిస్తున్నాయన్నారు. 18 సంవత్సరాలలోపు విద్యార్థులు, పిల్లలకు వాహనాలివ్వడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

మియాపూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ స్వర్ణపురికాలనీ ప్రధాన రహదారి కమాన్ నుంచి అబ్దుల్ కలాం విగ్రహం వద్ద వరకు రూ.75 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ డివిజన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా హెచ్ఎంటీ స్వర్ణపురికాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణంలో ప్రధాన సమస్య పరిష్కారమయిందన్నారు. డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గద్దర్ జయంతి



గద్దర్ జయంతి కార్యక్రమంలో అతిథులు, విద్యార్థులు

రాయదుర్గం, జనవరి 31(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో బహుజన స్టూడెంట్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం గద్దర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, బహుజన నాయకుడు వర్గాల ధనుంజయ్, విశిష్ట అతిథిగా తెల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ హాజరయ్యారు. గద్దర్ ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. బీఎస్ఎఫ్ అధ్యక్షులు జోగు రమేష్, జనరల్ సెక్రటరీ విమల, వైస్ ప్రెసిడెంట్ దివాకర్, నవీన్ జాయింట్ సెక్రటరీ త్రివేణి, హరీష్, జగదీష్, అంజి, సాయి, శ్రావణి, అనిల్, రచన, స్వాతి, అనూష, రోజా, మోహన్, సుస్మిత, పావని, జ్యోత్స్న పాల్గొన్నారు.

హైటెక్స్‌లో ఒకే రోజు మూడు ప్రదర్శనలు

● పెంపుడు జంతువుల ప్రేమికుల కోసం ప్రత్యేక ఆకర్షణగా పెటెక్స్
● చిన్నారులను ఆకట్టుకుంటూ కిడ్స్ ఎక్స్‌పో
● పిల్లల్లో వ్యాపార ఆలోచనలను రేకెత్తించే కిడ్స్ బిజినెస్ కార్నివాల్





హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పిల్లలను మాత్రమే కాదు, పెద్దలకు సైతం ఆసక్తికలిగిస్తూ నగరంలో ఒకే రోజు మూడు ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మాదాపూర్‌లోని హైటెక్స్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ప్రదర్శనలలో పెంపుడు జంతువుల ప్రేమికుల కోసం పెటెక్స్, చిన్నారుల కోసం కిడ్స్ ఫెయిర్‌తో పాటుగా పిల్లల్లో వ్యాపార ఆలోచనలను రేకెత్తిస్తూ కిడ్స్ బిజినెస్ కార్నివాల్‌ను ఇక్కడ ఏర్పాటుచేశారు. ఈ మూడు ప్రదర్శనలను కజకిస్తాన్ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మిర్ నాసిర్ అలీఖాన్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనల కోసం 12 రాష్ట్రాలు, ఐదు దేశాల నుంచి వచ్చి తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని హైటెక్స్ బిజినెస్ హెడ్ టీజీ శ్రీకాంత్ తెలిపారు. ఈ ప్రదర్శన కోసం 60 మంది ఎగ్జిబిటర్లు వచ్చారని చెబుతూ 70కు పైగా రకాల ఆక్వేరియం చేపలు కూడా ప్రదర్శిస్తున్నారన్నారు. డాక్టర్ నవాబ్ మిర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ, పెంపుడు జంతువులు చక్కటి స్నేహితులు. ఒత్తిడిని జయించడానికి అవి తోడ్పడతాయి. కొవిడ్ అనంతర కాలంలో పెంపుడు జంతువుల స్వీకరణ బాగా పెరిగిందన్నారు. కజికిస్తాన్‌లో ప్రపంచంలోనే తొలిసారిగా గుర్రాన్ని మచ్చిక చేసుకున్నారన్నారు. తొలి రోజు పెటెక్స్ షోలో భాగంగా పలు రకాల జాతుల శునకాలతో పాటుగా పిల్లులను సైతం ప్రదర్శించారు. వీటికి గ్రూమింగ్ చేసి పలు పోటీలలోనూ పోటీపడేలా చేశారు. షోలో భాగంగా క్యాట్ చాంపియన్‌షిప్‌ను సైతం నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పరిమాణపు పిల్లిజాతిగా గుర్తింపు పొందిన మైనీకూన్, బ్రిటీష్ షార్ట్ హెయిర్ సహా దాదాపు 200 రకాల పిల్లులు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. ఇక కిడ్స్ కార్నివాల్‌లో పిల్లలను ఆకట్టుకునే ప్రదర్శనలు అందుబాటులో ఉంచగా, కిడ్స్ బిజినెస్ కార్నివాల్‌లో చిన్నారులు తమ ఆలోచనలను పంచుకునే అవకాశం కల్పిస్తున్నారు. వీటితో పాటుగా బేకరీ ఉత్పత్తులను సైతం ప్రదర్శిస్తున్నారు.

నేడు స్వయం కోర్సుల అమలుపై జాతీయ వర్క్‌షాప్

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్వహిస్తున్న స్వయం కోర్సుల అమలుపై శనివారం హెచ్‌సీయూలో జాతీయస్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకతో పాటు అండమాన్, నికోబార్‌తో పాటు పలు కేంద్రపాలిత ప్రాంతాల్లోని యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థులు సుమారు 500 మంది ఈ వర్క్‌షాప్‌నకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. విద్యావిధానంలో యాక్సెస్, ఈక్విటీ, నాణ్యతను సాధించడానికి భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ స్వయం కోర్సులను రూపొందించిందని, అత్యంత వెనుకబడిన వారితో సహా అందరికీ అత్యుత్తమ బోధనా, అభ్యాస వనరులను కల్పించడమే స్వయం కోర్సుల ప్రధాన లక్ష్యమని చెప్పారు.



విరమణ చెందిన అధికారి అన్సారీని సన్మానిస్తున్న ఇన్‌చార్జి కమాండెంట్ బీవీ రెడ్డి

ఉత్తమ సేవలు అందించిన బీవీ రెడ్డి

గచ్చిబౌలి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ 8వ బెటాలియన్‌లో పనిచేసి శుక్రవారం పదవీవిరమణ చెందిన ఎండీ. జహూర్ అన్సారీని బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ బీవీ రెడ్డి ఘనంగా సన్మానించారు. బెటాలియన్‌లో సిబ్బందిలో స్నేహభావంతో మెలిగి, ఉత్తమ సేవలను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.రాంబాబు, అధికారులు రెహ్మాన్, పార్థసారధి, సీతారాం, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్యేకపూజలు చేస్తున్న భెల్ ఈడీలు కేబీ రాజా, శ్రీనివాస్‌రావు

పెద్దమ్మతల్లి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

భెల్‌కాలనీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌నకు గ్రామదేవతగా పూజలందుకుంటున్న పెద్దమ్మతల్లి దేవాలయంలో ధ్వజస్తంభ ద్వాదశ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా ప్రారంభమైయింది. దశాబ్దాల చరిత్ర కలిగిన శక్తి స్వరూపిణిగా శివారు ప్రజలచే నీరాజనాలందుకుంట్నున పెద్దమ్మతల్లికి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల ఆరంభం సందర్భంగా బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.భరణీధర్ రాజా, వై.శ్రీనివాస్‌రావు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. దేవాలయ మహామండపంలో ఏర్పాటు చేసిన యాగశాల వద్ద గణపతిపూజ, పుణ్యావచనం, దేవాలయ సంప్రోక్షణ తదితరులు పూజలు చేశారు. సాయంత్రం చండీహోమం, సామూహిక కుంకుమార్చనలకు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు మాధవరావు, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి విశ్వనాథం, కార్యవర్గసభ్యులు వేణుగోపాల్, మాణిక్యరెడ్డి, స్వామి, భాస్కర్, ఆర్ఎల్.కిషన్, వీననారాయణ, ఆర్.శివకుమార్, దేవేంద్రాచారి, కరుణాకర్, రాము, మధుసూదన్, ప్రధాన అర్చకులు గోపాల్‌శర్మ, అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నా చెరువు అభివృద్ధి ఎప్పుడు?

- రూ.170 కోట్లతో అసంపూర్తిగా పనులు
- ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపుడెక్కతో పూడిక
- మురికికూపంగా మారిన వైనం



వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లతో నిండిన ఎన్నాచెరువు

పేట్‌బషీరాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని వెన్నెలగడ్డ ఎన్నాచెరువు ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపుడెక్కతో నిండిపోయింది. చెరువులు చుట్టుపక్కల కాలనీల నుంచి వెలువడిన మురుగునీరు చెరువులోకి చేరుతోంది. తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. గతంలో ఈ చెరువును సుందరీకరణకు సుమారు రూ.170 కోట్లు నిధులు మంజూరయ్యాయి. చెరువు కట్టకు రిటర్నింగ్ వాలు, కట్ట వెడల్పు చేసి, తూతూ మంత్రంగా పనులు చేపట్టారు. ఆ తర్వాత నిధులు సరిపోకపోవడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. వర్షం వచ్చిన ప్రతీసారి చెరువులోని మురుగునీరు పొంగి పొర్లడం పరిపాటిగా మారింది. దీంతో చెరువు దిగువ ప్రాంతంలో ఉన్న కాలనీలను మురుగునీరు ముంచెత్తుతోంది. ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గోదావరి హోమ్స్, గాయత్రినగర్ కాలనీవాసుల పరిస్థితి దారుణంగా ఉంది. చెరువు ఎగువ, దిగువ బాగాన నాలా, బఫర్ జోన్‌లు కబ్జాకు గురికావడం, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడం సమస్యగా మారింది. చెరువు సుచిత్రా హైవేకు సమీపంలో ఉంది. సుందరీకరణ చేస్తామని అప్పట్లో అధికారులు హడావిడి చేసి, చెరువులో అక్కడక్కడ కొంత మేర పనులు చేసి, చేతులు దులుపుకున్నారు. చెరువు సుందరీకరణ కోసం కేటాయించిన కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరులా మారాయి. చెరువుపై వాకింగ్‌ట్రాక్, సుందరీకరణ పనులు ఆగిపోవడంతో చెరువు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పై కాలనీల నుంచి చెరువులోకి మురుగునీరు వచ్చి చేరడంతో చెరువు చుట్టుపక్కల ఉన్న ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛమైన గాలి కోసం రెండు నిమిషాలు బయట నిలబడలేని పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. చెరువు అలుగు పారే సమీపంలోని సాయిబాబా ఆలయం ఉంది. ప్రతీ గురువారం ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. అధికారులకు చెరువును అభివృద్ధి చేయాలని, మురుగు నీరు చెరువులో చేరకుండా చూడాలని అధికారులకు వివరించినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను తొలగించి, మురుగు నీరు చేరకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దోమల బెడద

వెన్నెలగడ్డ చెరువులో మురుగునీరు చేరడంతో పాటు గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. ఫలితంగా దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి అయిందంటే కంటి మీద కునుకు ఉండడం లేదు. చెరువు నుంచి వస్తున్న దుర్వాసనతో ప్రజలు ఇళ్లలోకి పోతున్నాం.

- లక్ష్మి, వెన్నెలగడ్డ



నిర్మాణాలను నేల మట్టం చేస్తున్న అధికారులు

అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల కొరడా

నిజాంపేట్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్టు కాలనీ పక్కనే ఉన్న ప్రభుత్వ సర్వేనెంబరు 334లో నిజాంపేట్‌కు చెందిన ఓ మాజీ కార్పొరేటర్, మరో వ్యక్తి వేర్వేరుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. ఈ నిర్మాణాలపై గతంలో బాచుపల్లి మండల అధికారులకు ఫిర్యాదులు చేశారు. కానీ చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై హైడ్రా అధికారులకు కూడా ఫిర్యాదులు అందాయి. గతంలో ఈ విషయాన్ని బీజేపీ నాయకులు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. దీంతో బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్ శుక్రవారం రంగంలోకి దిగి ఆర్ఐ నరేందర్, సిబ్బందితో కలిసి సుమారు 15 నిర్మాణాలను నేల మట్టం చేశారు. కానీ వీటిలో కొన్నింటిని పాక్షికంగా, మరి కొన్నిటిని పూర్తిగా నేలమట్టం చేశారు. ఇదే తరహాలో బాచుపల్లి మండల పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు కొనసాగుతాయన్నారు. నిర్మాణదారులను గుర్తించి, వారిపై భూ కబ్జాకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్‌డీఓ

గాజులరామారం, జనవరి31(ఆంధ్రజ్యోతి) : కబ్జా అవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ఉన్నతాధికారులు నడుం బిగించారు. గాజులరామారం డివిజన్‌లోని ప్రగతినగర్, మిథిలానగర్‌లో ప్రభుత్వ సర్వేనెంబరు 307లో మేడ్చల్ ఆర్‌డీఓ శ్యామ్‌ప్రకాష్, కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులతో కలిసి కబ్జా అవుతున్న భూములను శుక్రవారం పరిశీలించారు. త్వరలోనే దేవేందర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలను కూల్చి వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ మల్లికార్జున, ఆర్ఐ కలీమ్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథులు

సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయం

దుండిగల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): విశ్వ విద్యాలయాల ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 65 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య నిత్యానందరావు అన్నారు. బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి అభినందన సభలో తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావులు హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం విద్యారంగం పట్ల చూపుతున్న ప్రాధాన్యం ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సంగీత శాఖాధిపతి డాక్టర్లు రాధా సారంగపాని, పద్మప్రియ, రత్నశ్రీ, గడ్డం వెంకన్న, మరపు వెంకటేశం పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేఎం ప్రతాప్

10 నుంచి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

పేట్‌బషీరాబాద్, జనవరి31 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కెఎం ప్రతాప్ సభ్యులతో కలిసి ఆయన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించే ఉత్సవాలకు చుట్టుపక్కల కాలనీ ప్రజలు పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ధర్మకర్త రాగూర్ రాజేందర్‌సింగ్, శ్రీరాములుగౌడ్, లింగంగౌడ్, మురళీగౌడ్, శ్యామ్‌కుర్మా, నక్కా ప్రకాష్, వేణు, కిరణ్ మోహన్‌లు పాల్గొన్నారు.



- దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట్రావ్‌నాయక్‌ను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి శుక్రవారం కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనను కలిసిన వారిలో బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసగారి శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరినాయక్, వేణు ఉన్నారు.

- దుండిగల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి)

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలి : సీపీఐ



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

దుండిగల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదప్రజలందరికీ పథకాలు అందేలా చూడాలని బాచుపల్లి డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్‌కు సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, మోహన్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందక పోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



పైప్‌లైన్‌లో రహదారిపై నిలిచిన మురుగు నీరు

మురుగు తిప్ప.. వెళ్లేదెట్టా?

పేట్‌బషీరాబాద్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ డివిజన్‌లోని పైప్‌లైన్ రోడ్డులో మురుగునీరు రహదారిపైకి చేరింది. దీంతో ఈ రోడ్డుపై వచ్చిపోయే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉంటే సుచిత్రా నుంచి కుత్బుల్లాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌కు వెళ్లే అంతర్గత రహదారిలో మురుగునీరు రోడ్లపై చేరడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఈ రోడ్ల వెంట వెళ్లే పాదాచారులు, వాహనదారులు ముక్కు మూసుకొని ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మురుగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మూన్నాళ్ల ముచ్చటగా.. నాలాపై స్లాబ్‌లు

పేట్‌బషీరాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నాలాపై వేసిన స్లాబ్‌లు మూన్నాళ్ల ముచ్చటగానే మారుతున్నాయి. జీడిమెట్ల డివిజన్‌లో సర్వీస్ రోడ్డు పక్కనే వర్షాదారపు నీటి కోసం నాలాను గత ప్రభుత్వ హయాంలో లక్షలు ఖర్చు చేసి స్లాబ్‌లు వేశారు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సమీపంలో నాలాపై వేసిన స్లాబ్‌లు సైతం పగిలిపోయి ప్రమాదకరంగా మారింది.

డీసీఎం ఢీకొట్టడంతో వృద్ధుడి మృతి

జీడిమెట్ల, జనవరి 31(ఆంధ్రజ్యోతి): ఐదు రోజుల కితం అదృశ్యమైన వృద్ధుడు చింతల్‌లో డీసీఎం ఢీకొట్టడంతో తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ అల్వాల్, కుమ్మరిబస్తీకి చెందిన నేమూరి శంకర్‌గౌడ్(65) ఈనెల 26వ తేదిన అదృశ్యమయ్యాడు. కుటుంబసభ్యులు 29వ తేదీన అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదు చేశారు. 30వ తేది రాత్రి 11.30 గంటల సమయంలో చింతల్ ఆర్ఎన్‌సీ ఆసుపత్రి వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చి డీసీఎం వ్యాన్ శంకర్‌గౌడ్‌ను ఢీకొట్టింది. తీవ్రగాయాల పాలైన ఆయనను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టమునకు తరలించారు. డీసీఎం డ్రైవర్ పరారీలో ఉన్నాడు.



పూజల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్‌రెడ్డి

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా : హన్మంత్‌రెడ్డి

గాజులరామారం, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్, రావినారాయణరెడ్డినగర్, గాలిపోచమ్మ బస్తీలో రేణుకా ఎల్లమ్మ, గాలిపోచమ్మ బోనాల జాతరలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలన్నారు. ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి.నర్సింహ, డాన్ శ్రీను, గంధం రాములు, శంభీపూర్ యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపు



బార్ మూలమలుపు

గాజులరామారం, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామం ప్రధాన రోడ్డు మారింది. దేవేందర్‌నగర్ నుంచి గాజులరామారంకు వెళ్లే రోడ్డులో ఎల్ఎన్ రెస్టారెంట్ మూలమలుపు వాహనదారులకు మృత్యకుహరంగా మారింది. గతంలో ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నా అధికారులకు కనివిప్పు కలుగడం లేదు. మృతి చెందిన కొన్ని రోజుల వరకు అధికారులు హడావడి చేసి ఇక్క డ ఏ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. కానీ నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అధికారుల తీరుపై మండి పడుతున్నారు. ఈరోడ్డు గుండానే ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులే కాకా, లాల్‌సాబ్‌గూడ, రాజీవ్‌గృహకల్ప వాసులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈమూల మలుపువద్ద ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చెయ్యాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?



వేలాడుతున్న విద్యుత్ తీగలు

కుత్బుల్లాపూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. వివేకానంద విగ్రహం ఎదురుగా కాలనీ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం ఒరిగిపోయి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. స్తంభం పాతది కావడంతో పాటు తీగలు అధికంగా ఉండడంతో పక్కకు ఒరిగింది. కేవలం తీగల సహాయంతోనే నిలబడిందని, గాలి వస్తే తీగలతో సహా కూలిపోయే విధంగా ఉందని వాపోతున్నారు. ప్రజలు తెలుపుతున్నారు. విద్యుత్ అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని వేడుకుంటున్నారు.

సైబర్ బాధితులకు ఊరట

- రూ.1.37 కోట్లు బాధితుల ఖాతాల్లోకి
- జనవరిలో నమోదైన కేసుల్లో రికవరీ

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు నగర సైబర్ క్రైం పోలీసులు కొంత మేర ఊరట కలిగించారు. పలు కేసుల దర్యాప్తులో సైబర్ నేరగాళ్లకు చెందిన ఖాతాలను ఫ్రీజ్ చేసిన అధికారులు ఈ డబ్బును కోర్టు ఆదేశాల మేరకు బాధితుల ఖాతాల్లో జమ చేయించారు. జనవరి నెలలో నమోదైన 20 కేసులకు సంబంధించి రూ.1,37,61,261 నగదును బాధితులకు అందజేశారు. స్టాక్ ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు కోల్పోయిన 11 మంది బాధితులకు రూ.54,91550, డిజిటల్ అరెస్ట్ మోసంలో డబ్బులు కోల్పోయిన ఐదుగురి ఖాతాల్లో రూ.26,82,741, విదేశాల్లో ఉద్యోగం పేరుతో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వ్యక్తికి రూ.1,51,300, ప్రముఖ కంపెనీల పేరు చూసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వ్యక్తికి రూ.48,19,670, కస్టమర్ కేర్ మోసాల బారినపడ్డ ఇద్దరికి రూ.6,16,000 నగదు వారి ఖాతాల్లో జమ చేయించారు.



చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

పెద్దమ్మతల్లి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

భెల్‌కాలనీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ ఎనకు గ్రామదేవతగా పూజలందుకుంటున్న పెద్దమ్మతల్లి దేవాలయంలో ధ్వజస్తంభ ద్వాదశ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా ప్రారంభమైయింది. దశాబ్దాల చరిత్ర కలిగిన శక్తి స్వరూపిణిగా శివారు ప్రజలచే నీరాజనాలందుకుంటున్న పెద్దమ్మ తల్లికి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల ఆరంభం సందర్భంగా బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.భరణీదర్ రాజా, వై.శ్రీనివాస్‌రావు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. దేవాలయ మహామండపంలో ఏర్పాటు చేసిన యాగశాల వద్ద గణపతిపూజ, పుణ్యావచనం, దేవాలయ సంప్రోక్షణ తదితరులు పూజలు చేశారు. సాయంత్రం చండీహోమం, సామూహిక కుంకుమార్చనలకు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు మాధవరావు, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి విశ్వనాథం, కార్యవర్గసభ్యులు వేణుగోపాల్, మాణిక్యరెడ్డి, స్వామి, భాస్కర్, ఆర్ఎల్.కిషన్, ప్రధాన అర్చకులు గోపాల్‌శర్మ, అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.



కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో నాయకులు రాజిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సరితారావు, శివాజీ రాజు, ఉదయ్, గోపాల్‌రెడ్డి కలిసి శాలువాతో సన్మానించారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

● బాధ్యతల స్వీకరణ



కొంపల్లి పురపాలక సంఘంలో ప్రస్తుతం పని చేస్తున్న కమిషనర్ శ్రీహరి ఇస్నాపూర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసిన కృష్ణారెడ్డి శుక్రవారం కొంపల్లి పురపాలక సంఘంలో బాధ్యతలు చేపట్టారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

జేఎన్టీయూ వీసీ నియామకం మరింత ఆలస్యం

- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో నిలిచిన ఉత్తర్వులు
- మరో నెలరోజుల పాటు కొనసాగనున్న ఇన్‌చార్జ్ వీసీ బాలకిష్టారెడ్డి



జేఎన్టీయూ పరిపాలనా విభాగం

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకు కొత్త వైస్‌చాన్స్‌లర్ నియామకం మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. గతేడాది మే 21న ఖాళీ అయిన వర్సిటీ వీసీ పోస్టును భర్తీ చేసేందుకు ప్రభుత్వం పలుమార్లు ప్రయత్నించినా సాంకేతిక కారణాల రీత్యా నియామక ప్రక్రియ రెండుసార్లు వాయిదా పడింది. జనవరి 27న సెర్చ్ కమిటీ సమావేశం జరిగినప్పటికీ, తాజాగా శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మూడోసారి నియామక ప్రక్రియ నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో రెండు నెలలుగా జేఎన్‌టీయూకు ఇన్‌చార్జ్ వైస్‌చాన్స్‌లర్‌గా వ్యవహరిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి మరో నెల రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. స్వల్పకాలానికి ఇన్‌చార్జ్ వీసీగా వచ్చిన డాక్టర్ బాలకిష్టారెడ్డికి జేఎన్‌టీయూ వీసీగా మరో నెలపాటు గడువు లభించడంతో యూనివర్సిటీ పాలనపై పట్టు బిగించారు. తాజాగా వివిధ విభాగాలు, హోదాల్లో పనిచేస్తున్న పలువురు బోధన, బోధనేతర సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

బిక్స్ కొత్త డైరెక్టర్‌గా శ్రీనివాసులు

యూనివర్సిటీలో కీలకమైన బ్యూరో ఆఫ్ ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్(బిక్స్) విభాగానికి నూతన డైరెక్టర్‌గా సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసులును వీసీ ఆదేశాల మేరకు నియమిస్తూ రిజిస్ట్రార్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్ వెంకటేశ్వరరెడ్డిని సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. అలాగే, గతేడాది మంథని కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ డిప్యుటేషన్‌పై హైదరాబాద్ క్యాంపస్ కళాశాలకు వచ్చిన ప్రొఫెసర్ విష్ణువర్ధన్ డిప్యుటేషన్‌ను రద్దు చేయడంతో ఆయన తిరిగి మంథని కళాశాల ప్రిన్సిపాల్ పోస్టుకు వెళ్లిపోయారు. అలాగే, పరీక్షల విభాగం కంట్రోలర్‌ను కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేయగా, ఇదే విభాగం నుంచి మరో ముగ్గురు అధికారులను సొంత విభాగాలకు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

డిప్యూటేషన్లను రద్దు చేసే అవకాశం

మరోవైపు గత వీసీ హయాంలో జగిత్యాల జేఎన్‌టీయూ కాలేజీ నుంచి డిప్యుటేషన్‌పై భారీ సంఖ్యలో హైదరాబాద్ క్యాంపస్‌కు వచ్చిన ప్రొఫెసర్ల డిప్యుటేషన్లను సైతం రద్దు చేసే అవకాశం కనిపిస్తోంది. డిప్యుటేషన్‌పై హైదరాబాద్‌కు వచ్చిన ప్రొఫెసర్లు టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణతో పాటు పలు బోధనేతర కార్యక్రమాలకే పరిమితం కావడంపై విద్యార్థుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు జగిత్యాల విద్యార్థులకు ఫ్యాకల్టీ కొరత ఏర్పడడంతో కొందరు ప్రొఫెసర్ల డిప్యుటేషన్లను రద్దు చేసి వెనక్కి పంపాలని వర్సిటీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

బోధనేతర ఉద్యోగులకు స్థానచలనం

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీశ్‌ను మంథని నుంచి హైదరాబాద్‌కు, ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ రిజిస్ట్రార్ సుధను అకడమిక్ ఆడిట్ సెల్‌కు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌ను సుల్తాన్‌పూర్ నుంచి ఇంజనీరింగ్ విభాగానికి, సూపరింటెండెంట్ ప్రసన్నను సిరిసిల్ల నుంచి ఇంజనీరింగ్ విభాగానికి, సూపరింటెండెంట్ బాలరాజును జగిత్యాల నుంచి క్యాంపస్ కాలేజీకి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వీరవేణిని వనపర్తి నుంచి మేనేజ్‌మెంట్ కాలేజీకి బదిలీ చేశారు. త్వరలోనే మరికొందరు నాన్‌టీచింగ్ రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్థానచలనం ఉండనుందని సమాచారం.

నేడు స్వయం కోర్సుల అమలుపై జాతీయ వర్క్‌షాప్

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్వహిస్తున్న స్వయం కోర్సుల అమలుపై శనివారం హెచ్‌సీయూలో జాతీయస్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకతో పాటు అండమాన్, నికోబార్‌తో పాటు పలు కేంద్రపాలిత ప్రాంతాల్లోని యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థులు సుమారు 500 మంది ఈ వర్క్‌షాప్‌నకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. విద్యావిధానంలో యాక్సెస్, ఈక్విటీ, నాణ్యతను సాధించడానికి భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ స్వయం కోర్సులను రూపొందించిందని, అత్యంత వెనుకబడిన వారితో సహా అందరికీ అత్యుత్తమ బోధనా, అభ్యాస వనరులను కల్పించడమే స్వయం కోర్సుల ప్రధాన లక్ష్యమని చెప్పారు.

'థీమ్ పార్కుగా తీర్చిదిద్దుతాం'

చందానగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను సుందరీకరించే దిశగా చర్యలు చేపట్టుతామని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. అపర్ణ కమ్యూనిటీ ఫెడరేషన్ సభ్యులు పలుమార్లు ఉపకమిషనర్‌కు పార్క్‌లను అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనిని పురష్కరించుకొని శుక్రవారం వివిధ విభాగాల అధికారులతో కలిసి పార్కు స్థలాన్ని సందర్శించారు. కెఎస్ ఎన్‌క్లేవ్ అపర్ణల మధ్య సుమారుగా 2 ఎకరాల జీహెచ్‌ఎంసీ పార్కు స్థలం ఉంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానికంగా ఉండే పార్కును థీమ్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. అందుకుగాను తగు ప్రణాళికలను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈఈ కేవీఎస్ఎస్ రాజు, డీఈ దుర్గాప్రసాద్, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ రవికుమార్, టీపీఎస్ కార్తీక్, తదితరులు ఉన్నారు.

యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎమ్మెల్యే



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): యువత ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకుంటారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మేడ్చల్ రవాణ శాఖ, హైదరాబాద్ సైకిలిస్టు గ్రూప్ అండ్ రాయల్ క్లబ్ ఆఫ్ రైడర్స్ గ్రూప్ సభ్యుల భాగస్వామ్యంతో జీడిమెట్ల పేట్‌బషీరాబాద్‌లోని రవాణాశాఖ కార్యాలయంలో అవగాహన ర్యాలీని అల్వాల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, మేడ్చల్ డీటీఓ రఘునందనగౌడ్‌తో కలిసి జెండా ఊపారు. ఈ సందర్భంగా ఈ ర్యాలీని సుచిత్రా వరకు వెళ్లి, ఆర్‌టీఏ కార్యాలయం వరకు వాహనదారులు నిర్వహించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న ద్విచక్ర వాహనదారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదన్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెంట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాన్ని నడుప వద్దన్నారు. కార్యక్రమంలో ఎంవిఐలు ఎస్. శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, శ్రీనుబాబు, శిల్ప, ఉమ, త్రివేణి బాయ్, శ్రీకాంత్‌రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు, హైదరాబాద్ సైకిలిస్టు గ్రూప్ అధ్యక్షుడు రవీందర్, బైక్ రైడర్స్ భారతీ పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన

దుండిగల్: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బాచుపల్లిలోని వికాస్ ది కాన్సెప్ట్ స్కూల్లోని విద్యార్థులకు, డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ టీటీవో రఘునందన్‌రావు ట్రాఫిక్ రూల్స్‌ను పాటిద్దాం. రోడ్డు ప్రమాదాలను అరికడదాం అని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని మేడ్చల్ డీటీఓ రఘునందన్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీఈఓ సంజీవ్ కొండపల్లి, ప్రిన్సిపాల్ దుర్గాకుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవేణి, ట్రాన్స్ పోర్టు ఇన్‌చార్జి వెంకట్ పాల్గొన్నారు.